తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
9 మే 2024
సంపుటి : 01
సంచిక : 341
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## 11న ముగియనున్న ఎన్నికల ప్రచారం

- సాయంతరం నుంచి మద్యం షాపుల మూసివేత

**తరంగాలు-హైదరాబాద్**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. తిరిగి మంగళవారం ఉదయం మద్యం షాపులు తెరుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇకపోతే ఎన్నికల ప్రచారం 11న సాయంత్రి ముగియనుంది. ఈ క్రమంలో మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. దీంతో మద్యం ప్రియులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మరోవైపు -మిగతా 2 లో

# అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నం





- శామ్ పిట్రోడావి ముమ్మాటికీ 'జాతి వివక్ష' వ్యాఖ్యలు
- శరీరం రంగుతో ప్రజలను అవమానిస్తారా ?
- మతపరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారు?
- వరంగల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

**తరంగాలు-వరంగల్,**

మూడో విడత సార్వత్రిక ఎన్నికలతోనే ఎన్డీయే విజయం ఖాయమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వరంగల్ పరిధిలోని మామునూరులో నిర్వహించిన భాజపా ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన 'జాతి వివక్ష' వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. శరీర రంగు చూపి ప్రజలను అవమానిస్తారా? అని మండిపడ్డారు.'కాంగ్రెస్ -మిగతా 2 లో



## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

-బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే
-పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు
-మోడీ మరోమారు గెలిస్తే..ఇక నిరంకుశ పాలనే
-మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్

వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్÷–క్లబ్లోఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ -మిగతా 2 లో

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం



- అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

**తరంగాలు-నిజామాబాద్,**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పా టులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో కల్లాల్లోనే ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నాయి. ఇటీవలి వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధానన్యం వర్షం ధాటికి కొట్టుకు పోయింది. ఇదంతా మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం జరిగిందే తప్ప మరోటి కాదు. ధాన్యం రాగానే వెంటనే కాటాలు పెట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆచరణలో మాత్రం ఆమడ దూరంలో -మిగతా 2 లో

# పదేపదే అబద్దాలు చెప్పడంలో మోడీ దిట్ట



- ఉత్తరాది రైతులు మోడీ మెడలు వంచారు
- అలాగే మన రైతులు కూడా బిజెపికి బుద్ధి చెప్పాలి
- పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్దాలు ఆడారు
- రాముడి పేరుతో రాజకీయాలు సహించేది లేదు
- ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు-ఆర్మూర్,** పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్.. ఆర్మూర్ రైతులు అదేబాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ -మిగతా 2 లో



## ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమాగం అయ్యింది

- అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేసిన కాంగ్రెస్
- మహిళలకు బస్సు ప్రయాణం తప్ప ఒక్క హామీనెరవేరలే
- రైతులను, యువకులను.. అందర్నీ వంచించిన పార్టీ
- రైతుబంధు కూడా అందరికీ ఇవ్వరని అంటున్నారు
- మోడీతో వీసమెత్తు ప్రయోజనం జరగలేదు
- మనగళం పార్లమెంట్‌లో వినబడాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- వెంకట్రామి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- నర్సాపుఊర్ కార్నర్ మీటింగ్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**తరంగాలు-మెదక్,**

అరచేతిలో వైకుంఠం చూపించి.. మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. రైతులను, యువకులను.. అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని.. ఒక్క ఉచిత బస్సు మినహా ఏది కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. గత 15 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతున్న కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం నాడు మెదక్ పార్లమెంటు పరిధిలోని నర్సాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఐదు నెలల్లోనే రాష్ట్రం ఇంత ఆగమాగం -మిగతా 2 లో



## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

- ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి
- అబద్దాల ప్రచారంతో విమర్శలు దారుణం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే.. రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా? -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

## ఐదు నెలల్లోనే రాష్ట్రం
# ఆగమాగం అయ్యింది

(మొదటి తరువాయి)

ఎందుకయ్యిందని ప్రశ్నించారు. రైతుబంధు కూడా రేపు రేపు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తారంట.. పొలం దున్నినోళ్లకే ఇస్తారంట అని కేసీఆర్ అన్నారు. ఇంతకుముందు అట్ల వచ్చిందా? ఇంతకుముందు అందరికి వచ్చింది కదా? అని ప్రశ్నినంచారు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇయ్యాలి.. కానీ కోతలు అయినయ్.. కల్లాలు అయినయ్ ఇప్పుడు రైతుబంధు వేస్తామని అంటారు. ఇంతకంటే జోక్ ఏమైనా ఉంటదా? అని అడిగారు. తల, తోక లేకుండా ఈ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నష్టపరుస్తుందని మండిపడ్డారు. కరెంటు కోతల కారణంగా హైదరాబాద్‌లో పరిశ్రమలు వెళ్లిపోయే, ఐటీ దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్ల కోసం కోమటిబండ నుంచి నర్సాపూర్‌కు ప్రత్యేక లైన్ వేయించినా.. కాళేశ్వరం ప్రాజెక్టుతో నర్సాపూర్ లింక్ కావాలని.. శంకరంపేట నుంచి కాల్వలు తవ్వుతున్నారు.. మల్లన్నసాగర్ నుంచి ఒక్కసారి నీళ్లు రావడం మొదలైతే.. నర్సాపూర్ బంగారు తునక అవుతుంది.. దాన్ని ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదనే నమ్మకం లేదు. ఆ కాల్వ పూర్తి కావాలి.. మల్లన్న సాగర్ నుంచి బ్రహ్మాండంగా నీళ్లు రావాలంటే ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలవాలి.' కేసీఆర్ తెలిపారు. మనందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఇంకా నెరవేరుస్తదనే ఆశ లేదని అన్నారు. నర్సాపూర్‌ను కేసీఆర్ ఎన్ని రకాలుగా అభివృద్ధి చేసిండో మీ అందరికీ తెలుసని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 25 కోట్లు ఇచ్చిన.. వాటిని కూడా వాపస్ తీసుకెళు_న్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి డబ్బులు ఇచ్చినం.. వాటిని కూడా వాపస్ తీసుకెళ్తున్నారని చెప్పారు. కొల్చారం మండలంలో మల్లినాథ సూరి పేరు మీద యూనివర్సిటీని పెడదామని అనుకున్నాం.. దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసేలా లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హల్దీవాగు మీద, మంజీరా నది మీద 10 చెక్‌డ్యామ్‌లు కట్టాం.. దాని ద్వారా పంటలు పండించుకున్నాం.. దాన్నంతా దెబ్బ తీసే పరిస్థితులు వస్తున్నాయని పేర్కొన్నారు. అంటే సాగు నీరు రాదు.. తాగునీరు రావు.. కరెంటు రాదు.. సంక్షేమం లేదు. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానికి ఏదో కొండి పెట్టడం, తొండి పెట్టడం, అబద్దాలు చెప్పడం చేస్తుందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవాలని, మెదక్ ఎంపి అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎజెండాలో పేదల గోసలు, రైతుల బాధలుండవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. నర్సాపూర్ రోడ్‌షోలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నరేంద్ర మోదీ పార్టీతో ఏమన్నా పైసా లాభమైనా ఉన్నదా? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమైనా అయ్యిందా? మోదీ పాలనో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84కి పడిపోయింది. ఏ ప్రధానమంత్రి కాలంలో దిగజారనంత దిగజారిపోయింది. పెట్టుబడులు పోయాయి. పరిశ్రమలు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డునపడుతున్నరు. ఎల్ఐసీని ముంచే ప్రయత్నం చేస్తున్నరు. పబ్లిక్ సెక్టార్ అంతా ప్రైవేటీకరణ చేస్తున్నరు' అంటూ మండిపడ్డారు. మోదీ ఎజండాలో పేదల బాధలు, గోసలుండయ్. రైతుల బాధలుండవు. ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తే.. 750 మంది రైతులను చంపిన వ్యక్తి నరేంద్ర మోదీ. మళ్లీ యూపీ ఎన్నికలు వస్తే సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోదీ. ముఖ్యంగా యువకులు, విద్యా?ర్థులు, మేథావులు, ఆలోచనపరులతో నా మనవి. ఈ రాష్ట్రం, ఈ దేశం మనది. భవిష్యత్ మనది. దయచేసి ఆలోచించి ఓటు వేయండి. ఓ ఒరవడిలో కొట్టుకుపోయి ఓటు వేయడం కాదు. మనకు న్యాయం జరిగాలి. నర్సాపూర్‌లో లంబాడాలు ఎక్కువగా ఉన్నరు. నేను 58 సంవత్సరాలు మొత్తుకుంటే.. ఏ ముఖ్యమంత్రి లంబాడి తండాలను గ్రామ పంచాయతీలు చేయలేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిందే కేసీఆర్. మీకు డైరెక్ట్‌గా నిధులు పంపిందే కేసీఆర్. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు పెట్టిందే కేసీఆర్. ఇవన్నీ ఉన్నయ్. టీఎస్‌పీఎస్సీలో గ్రూప్-1 పరీక్షలు జరుగుతున్నయ్. పరీక్షల సమయంలో హైకోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. పదిశాతం రిజర్వేషన్లు విరుద్ధంగా ఉందని చెప్పింది

# అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నం





(మొదటి తరువాయి)

పాలనలో రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారు. ఎస్సీల విషయంలో ఆ పార్టీ వెనకడుగు వేసింది. దీనిపై నేనిచ్చిన వాగ్దానం నెరవేరుస్తా. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశాం. అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశాం. రెండోసారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశాం. ఆ ఆదివాసీ బిడ్డను హస్తం పార్టీ వ్యతిరేకించింది. ఆమెను ఓడించాలని యత్నించింది. దేశాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని ఆ పార్టీ చూస్తోంది? చాలా మంది ప్రజల శరీరరంగు నలుపు ఉంటుంది. దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలని మోదీ వ్యాఖ్యానించారు. దక్షిణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్‌పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని.. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో భూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి. ఆ పార్టీ హయాంలో రూ.వేల కోట్ల కుంభకోణాలు వెలుగుచూశాయి. ఇండియా కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను తీసుకువస్తామని చెబుతోంది. ప్రతి పార్టీకి ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా? రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించింది. రాష్ట్రంలో అ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయింది. ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీకి గురవుతోంది. అందులో ఒక భాగం హైదరాబాద్.. మరో భాగం దిల్లీకి వెళ్తోంది. భారాస ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణానికి పాల్పడింది. ఆ పార్టీని రక్షించే పనిలో కాంగ్రెస్ ఉంది. కాళేశ్వరం పేరిట జరిగిన నష్టాన్ని ఇప్పుడు రైతులు భరించాల్సిన పరిస్థితి. అన్నదాతకు భాజపా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. రికార్డు స్థాయిలో వరి, పత్తి కొనుగోళ్లు చేశాం. అన్నదాతలకు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తున్నాం. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించాం. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసినా సరిగా నిర్వహించట్లేదని మోదీ అన్నారు.

# వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ÷రైయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

## పదేపదే అబద్దాలు
# చెప్పడంలో మోడీ దిట్ట

(మొదటి తరువాయి)

తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. 2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో ముందుం చుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి...చెప్పిన అబద్దాన్నే మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటా మని చెప్పారు. కేసీఆర్ సవాళ్ల పైన నిలబడే వ్యక్తేనా అని ప్రశ్నించారు. అమరవీరుల స్థుపం కాడ కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఆర్మూర్ కు మున్సిపల్ కార్యాలయానికి రూ, 16 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక్క అవకాశం జీవన్ రెడ్డికి ఇవ్వండని కోరారు. పసుపు బోర్డు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

ఉండటం రైతులకు శాపంగా పరిణమించింది. జిల్లాల్లో కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాలేదు. పంట దిగుబడికి సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి నప్పటికీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదు. 20 రోజుల క్రితం నుంచే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి కసరత్తు ప్రారంభించిన అధికార యంత్రాంగం ఆచరణలో పెట్టడంలో మాత్రం వెనుకబడి పోయింది. ఫలితంగా ఆరుగాలం శ్రమించి, అధిక వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేసిన వరి పంట మూడు రోజుల క్రితం గాలివాన బీభత్సానికి కకావికలం అయింది. ఇటీవలి కురిసిన అకాల వర్షానికి పంటంతా నీట మునగగా, రైతన్నకు తీరని నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా జిల్లాల్లోవందల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పంట కోతకు వచ్చే సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని ఉంటే తమకు అకాల నష్టం జరిగి ఉండేది కాదని రైతులు అభిప్రాయపడుతున్నారు. యాసంగి సీజన్‌లో ముందుగా సాగు చేసిన చోట దాదాపు నెల రోజుల క్రితమే వరి కోతలు ప్రారంభం కాగా దిగుబడి అంచనాకు సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. తీరా పంట కోసి ఆరబెట్టిన తరువాత అ కాల వర్షం కురిసి ధాన్యం మొత్తం తడిసిపోయింది. కొంత మొత్తం వరదలకు కొట్టుకొని పోయింది. అధికారులు సకాలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఉంటే పంటను అమ్ముకొనే వారమని రైతులు వాపోతున్నారు.

# 11న ముగియనున్న ఎన్నికల ప్రచారం

(మొదటి తరువాయి)

వేసవికాలంలో బీర్ల కొరత ఏర్పడింది. చాలినన్ని బీర్లు దొరక్క మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. ఎండలు పెరగడం, ఐపీఎల్, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీర్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగిన సప్లై లేకపోవడంతో చాలా చోట్ల వైన్ షాపులలో నో స్టాక్? బోర్డులు పెడుతున్నారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యంప్రియులు కోరుతున్నారు. అయితే ఇదే అదనుగా చేసుకుని కొందరు కొన్ని చోట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోతున్నారు.

## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

ఆయన గుర్తు గాడిద గుడ్డా? అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపీని.. కురే కురే బీజేపీ అని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చిల్లర గాడు! అన్ని చిల్లర మాటలు మాట్లాడుతారని అని మాస్ సెటైర్లు విసిరారు. కేటీఆర్ పేరు కూడా ఉచ్చరించడం కూడా తనకు ఇష్టం ఉండదని.. అందుకే ఎప్పుడూ ఆయన పేరు ప్రస్తావించనని అన్నారు. కేటీఆర్ కామెంట్లపై తాను స్పందించనని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ 'రిజర్వేషన్' ప్రచారం ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని కొట్టిపారేశారు. వెనుకబడిన వర్గాలనుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చారని.. రిజర్వేషన్లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందని చెప్పు కొచ్చారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. దేశం, రాష్ట్రంలోఅత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పట్ల విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు అంత సానుకూలంగా మారుతోందన్నారు.

తరంగాలు

# భారీగా బిజెపిలోకి వలస

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్ గ్రామం నుండి పలు కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఖమ్మంలోని ఖమ్మం పార్లమెంటరీ కార్యాలయము నందు పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు తనయుడు తాండ్రవినీతి రావు జిల్లా ఉపాధ్యక్షుడు గుత్త వెంకటేశ్వరరావు తల్లాడ మండలం లోని అంబేద్కర్ వాసులైన మాజీ వార్డు సభ్యులు వరపర్ల రామారావు, దొడ్డ ప్రభాకర్, కోపల రాజారావు, జినుగు కిరణ్, తంబల ఆశీర్వాదం, లకు వినీత్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినీత్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో రోజురోజుకు పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ గెలుపు దిశలో పయనిస్తుందని ఖమ్మం ఖిలాపై మన కాషాయపు జెండా ఎగురువేయడం ఖాయం అనిపిస్తుందని రోజు రోజుకి వేలాదిమంది గ్రామీణ ప్రాంతాల నుంచి పార్టీలో చేరుతున్నారని సర్పంచులు ప్రజా ప్రతినిధులు



ప్రజలు యువత స్వచ్ఛందంగా పార్టీలో జాయిన్ అవుతున్నారని భారత పార్లమెంటులో మరల నరేంద్ర మోడీ ఏ ప్రధానమంత్రి అవుతారని ఖమ్మం కూడా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఆలోచనతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజా నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరి వినోద రావు గెలవాలని తాండ్ర గెలుపు కోసం మేమంతా కృషి చేస్తామని చెప్పడాన్ని బట్టి చూస్తుంటే ఖమ్మం జిల్లాలో కమలం వికసించడం ఖాయం అయిపోయిందనిపిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా ఉపాధ్యక్షులు గుత్త వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,ఆపతి వెంకట రామారావు భాజపా తల్లాడ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పోరిక బలరాం నాయక్ గెలుపుకై ఇంటింటా ప్రచారం



**తరంగాలు /మహబూబాబాద్**



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టి అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్‌లి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మరియు అన్ని రంగాలలో వెనుక బడిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోగకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టికి ఓటు వేసి గెలిపించాలని జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్ ఓటర్లను అభ్యర్థించారు వారి వెంట ఆల్ ఇండియా ట్రైబల్ జె.ఏ.సి రాష్ట్ర కన్వీనర్ భూక్య భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్ నాయక్, జి.వేణు నాయక్, కాంగ్రెస్ యూత్ లీడర్ భూక్యా సురేష్ నాయక్, బాలాజి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ గురై కాడెద్దులు మృతి



**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండలం మర్రి తండా జీపీకీ చెందిన వంకుడోత్ శ్రీను, సతీష్ చెందిన రెండు కాడేడ్లు బుదవారం మేతకు వెళ్ళగా విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన జరిగింది. మంగళవారం రాత్రి కురిసిన గాలివానకు కరెంటు పోల్లు పడిపోగా , వాటి విద్యుత్ తీగలు వైర్లు పొలంలో పడిపోయాయి ఉన్నాయని ఈనేపధ్యంలో మేతకు వెళ్లిన ఎడ్లు విద్యుత్ షాక్ గురై మృతి చెందయని బాధితులు తెలిపారు. వాటి విలువ రూ. 1లక్ష వరకూ ఉంటుందనీ బాధితులు వంకుడోత్ శ్రీను, సతీష్ లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వదిలేది లేదు



**తరంగాలు/ మహబూబాబాద్**

ట మహబూబాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు బుధవారం విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**తరంగాలు-కుత్బుల్లాపూర్**




టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న స్థానిక సూరారం 129 డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి భద్రప్పమరియు వారి మిత్రబృందం లావణ్య సుభద్ర ధనలక్ష్మి భాగ్య సువర్ణ వెంకటమ్మ విద్య జయ శ్రీ తదితరులు పాల్గొన్నా

## నిజాన్ని గ్రహించండి.... చేతి గుర్తును గెలిపించండి...

### -కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉధృతంగా ప్రచారం



**తరంగాలు/కేసముద్రం/**

సప్పిడి గుట్ట తండ గ్రామపంచాయతీ పరిధిలో మాన్సింగ్ తండ , సప్పిడి గుట్ట తండా, జంగమయ్య బోడు తండా లలో మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ పార్టీ అధ్యక్షుడు భానోత్.రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలను వివరిస్తూ బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మూడు నెలల లో నిలబెట్టుకోవడం జరిగింది అదేవిధంగా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుందని. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపట్టి జనాభా లెక్కల ప్రకారం గా రిజర్వేషన్లను కల్పించడం జరుగుతుంది, పేద ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది, చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. ఉపాధి హామీ చేసే కూలీలకు ప్రతిరోజు 400 రూపాయలు కనీస వేతనం వచ్చే విధంగా గ్యారెంటీ ఇవ్వడం జరిగింది. స్వామినాథన్ కమిషన్ ఆధారంగా కనీస మద్దతు ధర కి చట్టపరమైన హెూదాను కల్పించి రైతుకు న్యాయం చేసే విధంగా, రుణమాఫీ ని చేసే విధంగా కాంగ్రెస్ గ్యారంటీలను ప్రకటించడం జరిగింది. బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు రైతులను ,కూలీలను, విద్యార్థులను పట్టించుకోకుండా ఈరోజు కల్లబొల్లి మాటలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలు అమలుపరచలేదని సభలలో చెప్పడం విడ్డూరంగా ఉంది. 10 సంవత్సరాలు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి పథకాలన్నీ అమలు చేయకుండా మూడు నెలల కాలంలో పథకాలను అమలు చేయడం లేదని పార్టీలు కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం సిగ్గుచేటు. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కాలేశ్వరం ,సుందిళ్ల, మేడిగడ్డ ప్రాజెక్టులు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు కొట్టుకుపోయే దశలో నీటి రంగ నిపుణులు ప్రాజెక్టులో ఉన్న నీటిని ఖాళీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఖాళీ చేయించడం జరిగింది. ఈ పాపం బిఆర్ఎస్ పార్టీది కాదా ఈరోజు పంటలు ఎండిపోతాయి కాలువలలో నీళ్లు రావటం లేదు అని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్న వారికి నిజం తెలియదా అని ప్రశ్నిస్తున్నాం. ప్రజలందరూ నిజాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీని మరొకసారి ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేయాలని కోరుచున్నాను. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోతు బద్రు నాయక్, లచ్చిరాం, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, బానోత్ రవీందర్, జాటోత్. రా గ్య, వాల్,రాం, బాలు నాయక్, జాటోత్ కిషన్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తగ్గేదేలే....
## భారీ మెజార్టీ లక్ష్యంగా ప్రచారం...





**తరంగాలు/కేసముద్రం/**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ యొక్క విజయమే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం. బుధవారం కేసముద్రం పట్టణ పరిధిలో డిసిసి అధ్యక్షులు జన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళీ నాయక్, ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు రావుల మురళి ఆధ్వర్యంలో కట్టు కాల్వ, గిర్ని తండా, మార్కెట్ మేన్ రోడ్లలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా గడప గడప ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి సిహెచ్ వసంత్ రావు, వొలం రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, తారల సుధాకర్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తజొద్దీన్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్,సమ్మయ్య గౌడ్,అల్లం నిరంజన్,బోడ విక్కి, బదవత్ సుమన్,ఎండీ అలీమ్,పర్కాల కుమార్, బల,హనుమ, ఎండీ సమీర్,చేడుపేల్లి యెలెందర్, నర్సయ్య, ఆగే చిన్న వెంకన్న, మామిడిచెట్టి మల్లయ్య, రామచందర్, బాధ్య, రామచంద్రు, యాస మురళీ, ఆగే శ్రీను,పిల్లి రమేష్,ఎండీ నురోదిన్, బన్నిషెట్టి వెంకటేష్,మద రమేష్,కత్రేవుల సతీశ్, మల్క వెంకన్న, సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ కు మద్దతుగా ఎంపీపీ, యాదగిరి రెడ్డి, సంజీవరెడ్డి..!

-ఒక్కొక్కరుగా కారు దిగుతున్న నాయకులు
-బీఆర్ఎస్ కు బైబై.. చేతికి హాయ్.. హాయ్..
-నేడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా ఆలోచన..!?





**తరంగాలు / నర్సింహుల పేట**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నర్సింహులపేట మండలంలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గ రాజకీయం కొత్త పుంతలు తొక్కుతోంది.
రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఒక్కరొక్కరుగా కారు దిగి చేయి పట్టుకునేందుకు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరాకున్నప్పటికి ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మద్దతుగా నర్సింహులపేట ఎంపీపీ టేకుల సుశీల, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎంపీపీ భర్త టేకుల యాదగిరి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లుతో పాటు, మాజీ అధ్యక్షులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కు నేడు బై బై చెప్పి చేతికి హాయ్ చెప్పేందుకు భారీ సంఖ్యలో రాజీనామాకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తొ ఫోన్ ద్వారా మాట్లాడి ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు వేయించేలా ఒప్పించారు. బి. ఆర్. ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరకున్నప్పటికీ వారు, వారి అనుచరులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పరితపించడం హర్షనీయం అని డి. వై. గిరి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**బీఆర్ఎస్ కు బైబై.. చేతికి హాయ్.. హాయ్..**
డోర్నకల్ అసెంబ్లీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలకు ప్రాధాన్యత ఇవ్వకున్నప్పటికి రోజు రోజుకు రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అనేక మంది నాయకులు బీఆర్ఎస్ కు బై బై చెప్పేందుకు సిద్ధం అవుతూ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కీ అనూహ్య మద్దతుగా నిలుస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏమి హామీ లేకున్నప్పటికి పీసీసీ మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి బలరాం నాయక్ గెలుపు లక్ష్యంగా చేరికలు జరుగని నాయకులందరిని కలిసి కాంగ్రెస్ పార్టీకీ మద్దతు కూడగడుతున్నారు

**ఇటీవల నున్న రమణ, సుధాకర్ రెడ్డి రాజీనామా..**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీయలు క్రమక్రమంగా మారుతూ వచ్చాయి. కొందరు బీఆర్ఎస్ నాయకులు కారు దిగేందుకు సిద్దమయ్యారు. ఇటీవల డోర్నకల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, కురవి మండల నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి లు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రెండు రోజుల క్రితం రాజీనామా చేశారు. నర్సింహులపేట మండల కేంద్రంలో నేడు టేకుల యాదగిరి రెడ్డి, బొబ్బ సంజీవరెడ్డి, వారి అనుచరులతో కలసి బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. గతంలో నూకల నరేష్ రెడ్డి మామిడి తోట లో టేకుల యాదగిరి రెడ్డి, బోబ్బ సంజీవరెడ్డి లు సమావేశమైన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఓకే చెప్పిన కొందరు లోకల్ లీడర్లు అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ వీరి చేరికపై ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ లో వీరి చేరిక ఆలస్యమైంది. ఈ లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మద్దతు అనివార్యం కావడం, గతంలో బలరాం నాయక్ పరిచయం, కేంద్ర మంత్రిగా ఆయన అభివృద్ధి పట్ల ఆకర్షతులైన వీరు బేషరతు మద్దతు ప్రకటంచారు. ఈరోజు నుండి స్వతంత్రంగా కాంగ్రెస్ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేయించి గెలిపిస్తామని ప్రతిన భూనారు. నర్సింహోల పేట మండలం వారు నియోజకవర్గబి. ఆర్. ఎస్ నాయకులు సైతం ఆయా పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు కోరారు.

# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధం..






- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**తరంగాలు /మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS జిల్లా పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం అయ్యారు. ఈ సమావేశం లో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు గురించి సమీక్షా నిర్వహించడం జరిగింది. ఎన్నికలకు ముందు 72 గంటల నుండి చేయవలసిన కాసరత్తుల గురించి అధికారులకు వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొదలయినా సమయం నుండి బాలట్ బాక్సులు సంరక్షణ, కౌంటింగ్ మరియు ఫలితల వెల్లడి వరకు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఎస్పీ అన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు ఆటంకాలు లేకుండా ఉండేలా పోలీసు సిబ్బందిని నియమించాలని అన్నారు.. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు చేపట్టలన్నారు . పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ శాఖ కార్యాచరణ గురించి వివరించారు. జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలను పోలీస్ శాఖ గుర్తించింది గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల దృష్ట్యా వీటిని ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. రౌడీలు పాత నేరస్తులు గొడవలకు పాల్పడే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి . తహీశీల్దారుల ఎదుట వారిని బైండోవర్ చేయాలాన్నారు.. నిత్యం వారి కదలికల పై దృష్టి సారించాలని అన్నారు.. స్థానిక సీఐలు, ఎస్సైలు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసుల సహకారంతో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తారు. ఇప్పటికే చేరుకున్న కేంద్ర బలగాలకు తోడు సర్కిల్ కేంద్రాల పరిధిలోకి అదనపు బలగాలతో ఎన్నికలు నీవహించాలని అన్నారు.. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ పందరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు, ఎస్. ఐ లు, అధికారులు పాల్గొన్నారు.

# మోదీది అరాచక పాలన

-బీజేపీ కి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు
-రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి
-రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు. బుధవారం నగరంలోని శ్రీశ్రీ హొటల్ లో జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు.

**రాజ్యాంగం మారుస్తారంట..**
అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే.. పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నేత దొడ్డ నగేష్ అధ్యక్షతన..జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, వడ్డే బోయిన నరసింహారావు, ఏ ఎస్ ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, నాయకులు ఎండీ.ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఒక్క హామీ కూడా ఇవ్వలేదు: వినోద్

**తరంగాలు-కరీంనగర్**



ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడకు వచ్చిన ప్రధాని మోదీ ప్రజలకు ఒక్క హామీ కూడా ఇవ్వలేదని విమర్శించారు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ . కాశీకి ఎంపీ అయిన మోదీ.. దక్షిణ కాశీకి వస్తున్నారంటే గొప్ప ప్రకటన చేస్తారనుకున్నారు. వేములవాడ ఆలయాన్ని తీర్చిదిద్దుతానని కూడా మోదీ చెప్పలేదన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద వేములవాడ, కొండగట్టును చేర్చాలని తాను గతంలో కేంద్రాన్ని కోరినట్లుగా గుర్తుచేశారు. వేములవాడ అభివృద్ధికి నిధులు కోరితే ఇవ్వలేదన్న వినోద్ కుమార్.. ఇవాళ మోదీ హామీ ఇస్తారని ఆశించానన్నారు. వేములవాడ అభివృద్ధి గురించి బండి సంజయ్ ఎందుకు పట్టించుకోవట్లేదని వినోద్ కుమార్ ప్రశ్నించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని నిలదీశారు.

## క్యామ మల్లేష్ గెలుపు ఖాయం : భాష



**తరంగాలు-కరీంనగర్-యాచారం**
యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామంలో యాచారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్చభాష ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు క్యామ మల్లేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు . మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వొచ్చిందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిన మోసపూరిత హామీలను ప్రజలు గమనించాలని అన్నారు. తెలిసి తెలియక చీకటి రోజులు తెచ్చుకున్నమని, భవిష్యత్ తరాలను ద్రుష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు వోటు వేయాలని కోరారు. కేసీఆర్ పథకాలు అందని ఇల్లు లేదన్నారు,
కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వొస్తే 6 గ్యారెంటీల పై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఆదుకునే నాయకుడు క్యామ మల్లేష్ అని అన్నారు. ఈకార్యక్రమంలో , మేడిపల్లి - నక్కర్త మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీ మోరుగు శివలీల రమేష పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీను, ఏ వి జి ఫౌండేషన్ ఆడాల గణేష్ ,మరియు BRS పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరి రక్షణకై బిఎస్పీ ని గెలిపించండి

-మహబూబాబాద్ ఇంచార్జ్ దార్ల శివరాజ్.



**తరంగాలు //కేసంద్రం //**
బిఎస్పీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కోనేటి సుజాత రాజ్యాంగ పరి రక్షణకై బహుజన్ సమాజ్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని %దీ్రా% పార్లమెంట్ అభ్యర్థి కోనేటి సుజాత కోరారు మంగళవారం మహబూబాబాద్ అసెంబ్లీ కేసముద్రం మండల కేంద్రము లో వ్యవసాయ మార్కెట్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది.అనతరం డా అంబేడ్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు..కేంద్రం లో డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిదప చైతన్య నగర మరియు బెరువాడ గ్రామాల్లో సైతం ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జీ దార్ల శివరాజ్, జిల్లా అధ్యక్షులు ఈసంపెల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను , జిల్లా కార్యదర్శి మరియు అసెంబ్లీ ఇంచార్జీ పాల్వాయి బుచ్చిరాములు, కిరణ్, రాజేష్ రవి, గణేష్ నాయక్, లక్ష్మి, కాంతమ్మ తదితులున్నారు

## పోస్టల్ బ్యాలెట్ తేదీ పొడగింపు

**తరంగాలు /మహబూబాబాద్**



పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదీని మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ నియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# కాంగ్రెస్ చేతిలో మరోసారి మోసపోకండి

**-బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్**
**-బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో కొత్తగూడెం, ఖమ్మం ఉండాలంటే బిజెపి ఎంపీ ని గెలిపించాలని పలువురు వక్తలు కోరారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి మధ్య మధ్యలో ప్రచార రథం దిగి దుకాణదారులను, ఇళ్లలోకు వెళ్లి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్ మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపి కి ఇవ్వాలని కోరారు. నా మిత్రుడు వినోద్ రావు కోసం ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చానని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఆయనను గెలిపించిన తర్వాత రెండేళ్లలోపు అర్హులైన ప్రతి ఇంట్లో కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ మీ ఇంటికి అందజేస్తారని తెలియజేశారు. కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు బిజెపి ఉజ్వల పథకం కింద రాయితీ గ్యాస్ అందించారన్నారు. ఎన్నికల సమయంలో అబద్ధపు వాగ్దానాలతో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులను మా రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లో ఒక్క ఓటు దెబ్బతో వారిని ఇంటికి పంపించారని అక్కడి ప్రజలను మెచ్చుకున్నారు. భారతదేశంలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ప్రధాన మంత్రి మోడీ వెనక్కి తగ్గేది లేదని సరిహద్దుల్లో సైతం శత్రువులను గడ గడ లాడించారని, కరోనా సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ లేదని కాంగ్రెస్ వారికి సైతం ఉచితంగా కరోనా కట్టడి వ్యాక్సిన్ అందించినట్లు గుర్తు చేశారు. నా పేరు కమల్ అని పోలింగ్ రోజున కమలం పువ్వు గుర్తు బటన్ నొక్కితే నన్ను ఆశీర్వదించినట్లేనని ఇది బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుకు దోహదపడుతుందన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ... కొత్తగూడెం ప్రజల్ని చూస్తుంటే 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. మనతోపాటు మన ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ని అడిగి మంచి ఆసుపత్రి, ఐటీ హబ్, తెచ్చుకుందామన్నారు. కేటీపీఎస్ మూతపడుతుందని దాని పునర్ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు. సింగరేణి కూడా విస్తరించాలన్నారు . ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చి రవాణా సౌకర్యం మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. దేశంలో సంక్షోభాలు, కరోనా సమస్య వచ్చిన ప్రధాని మోడీ ప్రజల మధ్యలో ఉండి పాలన చేశారని గుర్తు చేశారు. నా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బస్తర్ మహారాజ్ కమలచంద్ర ఖమ్మం సమస్య ను వెంటనే ప్రధాన మంత్రి కార్యాలయం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ మాట్లాడుతూ మే 13వ తేదీన ఈవీఎం బ్యాలెట్ నాలుగో నెంబర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కొత్తగూడెం ప్రజలను విజ్ఞప్తి వేశారు.సీనియర్ రాజకీయ నాయకులు జి వి కే మనోహర్ మాట్లాడారు. బొగ్గు పరిశ్రమ రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని, కేంద్ర ప్రభుత్వంతో దానిని రక్షించాలంటే బిజెపి ఎంపీ గెలవాలన్నారు. ఈ రోడ్ షోలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కొత్త నాటకాలతో వస్తున్నారు

**-ఎన్నికట్టలు తీసుకుని వెంకట్రామిరెడ్డికి సీటు ఇచ్చారు**
**-మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన రఘునందన్**




**తరంగాలు-సిద్దిపేట,**
బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రఘునందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు. దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లున్ని కొట్టలేదా కేసీఆర్ అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్‌తో కేసీఆర్‌కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుఃకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఅరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం... మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం: తుమ్మల



**తరంగాలు-ఖమ్మం**
ఇటీవల కురిసిన వర్షాలకు రైతులెవరూ అధైర్యపడొద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమది రైతు ప్రభుత్వమని, అన్నదాతలకు అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని వివరించారు. రాబోయే బ్జడెట్ సమావేశాల తర్వాత రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీ చేస్తామన్నారు.

## మృతు రాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేత


**-ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..**



**తరంగాలు-వెల్దండ**
మండల పరిధిలోని ఈదమ్మ బండ తండా లో బుధవారం అనారోగ్యంతో నేనావత్ ఉంగ్లి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, నాయకులు భాస్కర్ రావు,వెంకట్ రెడ్డి తిరుమల్ రావు,రాజు నాయక్, శేఖర్,నిరంజన్, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన కెసిఆర్

**-కాంగ్రెస్ పాలనలో తిరోగమన చర్యలు: వేమల**



**తరంగాలు-నిజామాబాద్,**
రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పునరంకితం అవుతామని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డిఅన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ నెరవేర్చారని, అందుకే ప్రజల్లో కెసిఆర్ పట్ల ఆదరణ తగ్గలేదని అన్నారు. ఈ తొమ్మిళ్ళ కాలంలో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశామని అన్నారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరిచేర్చామని ఆయన చెప్పారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా 30 ఏళ్ళప్రజల ఆకాంక్షలు నెరవేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళల వికాసమే లక్ష్యంగా పనిచేశామని ఆయన స్పష్టం చేశారు.

# కేసీఆర్ రుణం తీర్చుకునే సమయమిదే

**-నిజానికి - అబద్దానికి మధ్య పోరులో నాదే విజయం**
**-నా గెలుపుతోనే మళ్లీ జిల్లా కళకళ**
**-మళ్లీ గెలిస్తే పార్లమెంట్ లో గర్జిస్తా**
**-కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి,ఆత్మీయ సమావేశాల్లో నామ**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతుగా నిలవాలని ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, బోనకల్, నాగులవంచ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగిన బూత్, ఆత్మీయ సమావేశాల్లో నామ మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,నిశ్శబ్ద విప్లవాన్ని ప్రజలు ఛేదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళ లాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి - అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు. తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు.రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్ లో ఖమ్మం గడ్డ కోసం పోరాడతానని చెప్పారు.కరోన సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకెంతో సేవ చేశానని, కరోన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారిని కలిసి బతుకు భరోసా ఇవ్వడమే కాకుండా 5 జిల్లాల్లో పెద్ద ఎత్తున శానిటైజర్, మాస్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున భోజనాలు పెట్టి, పేదలను అదుకున్నామని చెప్పారు.తెలంగాణపై కుట్రలను తిప్పికొట్టాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలుండాలని అన్నారు. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రంగుల సినిమా చూపించి, అధికా రంలోకి వచ్చిన ఈ 5 నెలల్లో కాంగ్రెస్ గురించి పూర్తిగా ప్రజలకు అర్ధమైందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. ఇంత వరకు రైతు బంధు పూర్తిగా పడలేదని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ జేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కేసీఆర్ కావాలో ....కరవు తెచ్చిన కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జిల్లా భవిష్యత్ ను, ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని అన్నారు.అరచేతిలో వైకుంఠం చూపించి, ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలన్నారు. తెలంగాణా,జిల్లా ప్రయోజనాలు నెరవేరాల%శీ%టే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వ్యతిరేకులను నరికేయండి

**-అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్**
**-వైఎస్ భారతికి షర్మిల కౌంటర్**



**తరంగాలు-కడప,**
ఓటమి భయంతో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. దీని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని.. ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచినట్లేనన్నారు. కడపలో వైకాపా సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి.. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా? గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే నాకు ఓటెయ్యండి. మీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండి. దేవుడు మా వైపే ఉంటాడు.. గొడ్డలితో నరికే వాళ్ల వైపు కాదు‘ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్టాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తో పొత్తుపెట్టుని.. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో ఏ పొత్తు లేదన్నట్టుగా సభల్లో ఆయనను దూషిస్తున్నారని షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ తిప్పలన్నీ కేవలం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం ఆయన చేస్తున్నారని ఆరోపించారు. అంటే హిందూ , టీడీపీ , బీజేపీ ఓటు బ్యాంక్ ఇన్స్ఫాక్టుగా చంద్రబాబు పొత్తుతో ఉండాలని.. మిగతా మైనారిటీ ఓటు బ్యాంక్ అంతా జగన్ కార్నర్ చేసుకోగలిగితే.. ఈ రెండు ఓటు బ్యాంక్‌లు మళ్లీ మోదీకే లబ్ది చేకూరాలన్నది ప్రధాని స్టాట్రజీ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీగారు.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోలు కాదు.. ప్రజల గుండెచప్పుడు ఒకసారి వినండి'.. అంటూ షర్మిల టేప్ రికార్డర్ ఆన్ చేశారు. మన్‌కీ బాత్‌లో మోదీ ప్రసంగిస్తుంటారని, ఈ విధంగా ఆయనకు చెబితే అర్థమవుతుందని తమకు అనిపించిందని ఆమె అన్నారు. ఏపీ మన్‌కీ బాత్ ఒకసారి ప్రధాని చెవిలో పడితే బాగుంటుందని ఆమె అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేస్తున్నాం

-నర్సాపూర్‌లో రాహుల్ సభ ఏర్పాట్లు
-పరిశీలించిన మంత్రి సురేఖ



**తరంగాలు-మెదక్,**
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 5 హామీలు అమలయ్యాయని.. రైతుబంధు కూడా పూర్తింయిదని మంత్రి కొండా సురేఖ చెప్పార. నర్సాపూర్‌లో గురువారం జరగబోయే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సభా స్థలాన్ని మంత్రి కొండా సురేఖ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని.. బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిధులు రాలేదని చెప్పారు. మెదక్‌లో ప్రతి చిన్న కార్యకర్త నుండి పెద్ద స్థాయి నాయకులు అహర్నిశలు కష్టపడి ఎంపీ అభ్యర్థి నీలం మధును లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ బహిరంగ సభను 50 వేల మందితో విజయవంతం చేయాలన్నారు. మెదక్ ప్రాంతానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేసిందేమీ లేదని విమర్శించారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.




**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
బుధవారం జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఎంపీ ఓలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ, పోలింగ్ కేంద్రాలు నిర్వహించుచున్న గ్రామ సెక్రెటరీలతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంటు, మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ సౌకర్యం విధిగా ఏర్పాటు చేయాలని అందరూ ఎంపీడీవోలను, ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఇంకా పురో గతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు , వెంటనే పూర్తి చేసి ఓటర్లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్ని పనులను పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు .
ప్రతి పాఠశాలలో రిపేర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చేపట్టాలని, తాత్కాలిక మరమ్మత్తులు చేయరాదని హెచ్చరించారు.
ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్ జరుగుతున్న చోట చెరువుల నుండి సారవంతమైన మట్టిని రైతుల పొలాలలో ఉపయోగించుకొనుటకు వారి సొంత ఖర్చులపై మట్టి తీసుకువెళ్లలని అట్టి రవాణాకు గ్రామ కార్యదర్శి ఎక్కడ నుంచి మట్టి తీసి వెళుతున్నారు, ఎక్కడికి తీసుకెళుతున్నారు అనే విషయం రసీదు ద్వారా తెలియజేస్తూ పంపాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా ట్రాక్టరు మట్టి రవాణా అక్రమ మార్గం ద్వారా జరుగుతున్నది అని పట్టుపడితే దానికి పంచాయితీ కార్యదర్శి పూర్తి బాధ్యతలు వహించవలసి ఉంటుందని, అతనిపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని, ప్రచారం చేయడానికి వచ్చిన పార్టీ కార్యకర్తలను అనుమతించరాదని పనులు పూర్తయ్యాక సాయంత్రం సమయంలో ప్రచారం నిర్వహించవలసిందిగా వారిని కోరాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది అందరూ విధిగా ఎన్నికల నియామవళి ఆచరించి విధులు చేయాలని పోలింగ్ అనంతరం జూన్ 5 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





-జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

**తరంగాలు /మహబూబాబాద్**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం రోజున ఎన్నికల నిర్వహణ విధానాలపైన జిల్లా లెవల్ మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్ మరియు రాములు మహబూబాబాద్, డోర్నకల్ సెక్టోరియల్ అధికారులకు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలోజిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని శిక్షణ విధి విధానాలను ప్రతి ఒక్క సెక్టోరియల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారుల బాధ్యత చాలా కీలకమైనదని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిరోజు చాలా కీలకమైనదని అన్నారు. ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికలకు ముందు రోజు ఏమి చేయాలి? ఎన్నికల రోజు నిర్వహించవలసిన ప్రధాన విధులను క్షుణ్ణంగా వివరించారు. మే 10 వరకు పోలింగ్ కేంద్రంలో ఉండవలసిన కనీస అవసరాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఇదివరకే నోడల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ప్రతి సెక్ట్రోరియల్ అధికారులు జిల్లా/మండలం లోని ఎంపిడివో ,తహసీల్దార్ల తో కోఆర్డినేట్ చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులు కల్పించడంలో ఏదైనా సమస్య ఉంటే ముందుగానే పరిష్కరించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ఉండేలా చూడాలని అందులో ముఖ్యంగా వృద్దులు , దివ్యాంగుల ఓటర్లకు ర్యాంప్, వీల్ చైర్ ఓటర్లకు అందుబాటులో అనుకూలంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం వేసవి కాలంలో ఓటర్లకు కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఎన్నికల నిర్వహణలో పంచాయితీ కార్యదర్శులను వినియోగించు కోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఈవీఎం లలో ఎలాంటి సాంకేతిక లోపం లేకుండా చూడాలని అన్నారు. భారత ఎన్నికల కమిషను ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు, తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి , సైదులు సెక్టార్ ఆఫీసర్స్ మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో కెసిఆర్‌కు ఘన స్వాగతం

-మంగళహారతులతో స్వాగతించిన మహిళలు



**తరంగాలు-గజ్వేల్,**
ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ బస్సు యాత్ర నర్సాపూర్ చేరుకుంది. బుధవారంసాయంత్రం ఎర్రవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరిన కేసీఆర్.. గజ్వేల్ మీదుగా నర్సాపూర్ బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేతకు ఘన స్వాగతం లభించింది. గత 15 రోజులోగా దిగ్విజయంగా కొనసాగుతున్న కేసీఆర్ బస్సు యాత్ర తమ పట్టణానికి చేరుకోవడంతో గజ్వేల్ వాసులు ఆనందంతో ఆహ్వానం పలికారు. గజ్వేల్ చేరుకున్న మహానేతకు మంగళహారతులతో స్వాగతం పలికారు. గజ్వేల్ మహిళలు విజయ తిలకం దిద్ది బస్సుయాత్రను నర్సాపూర్ దిశగా సాగనంపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినతే కేసీఆర్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. వారందరికీ అభివాదం చేస్తూ, నేతలను పలకరిస్తూ నర్సాపూర్‌కు బయల్దేరి వెళ్లారు.

# వరంగల్‌లో విషాద ఘటన

-ఇనుప స్టూల్ పడి చిన్నారి మృతి



**తరంగాలు-హన్మకొండ,**
ప్రమాదవశాత్తు చిన్నారిపై ఇనుప స్టూల్ పడి మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కాజీపేటలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం చెంపా జిల్లా జంజ్గిర్ మండలం మదీర్ పారా వీధికి చెందిన లోక్‌నాథ్ ఖర్ష్ బతుకు దెరువు కోసం భార్యాపిల్లలతో నాలుగు నెలల క్రితం హనుమకొండకు వచ్చి మేస్త్రీ పని చేసుకుంటున్నాడు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. పెద్ద కూతురు చంచల్(5), రెండో కూతురు చాంద్ ఖర్ష్ (3), చిన్న కూతురు రోషిత ఖర్ష్ (6 నెలలు). వీరు పది రోజుల క్రితం కాజీపేట పట్టణం సోమిడిలోని రెడ్డికాలనీలో ఇంటి నిర్మాణ పనులు చేస్తూ అక్కడే రేకుల షెడ్డులో ఉంటున్నారు. నాలుగు రోజులుగా అక్కడ ఇంటి పనులు ఆగిపోవడంతో లోక్‌నాథ్ ఖర్ష్ వేరే చోట ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడు. ఆయన భార్య ఎప్పటిలాగే రెడ్డి కాలనీలోని ఇంటిలో 5 ఫీట్ల స్టూల్‌కు, దర్వాజకు చీరతో ఉయ్యాల కట్టి చిన్న కూతురు రోషిత ఖర్ష్‌ను పడుకోబెట్టింది. ఆమె ఇంట్లో పనిచేస్తుండగా స్టూల్ నాలుగు కాళ్లు సరిగా లేక అదుపు తప్పడంతో రోషిత ఖర్ష్ కిందపడి ఆమె నుదిటిపై స్టూల్ పడింది. దీంతో తీవ్ర గాయాలు కాగా నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఎంజీఎం దవాఖానకు పంపించగా చికిత్స పొందుతూ మృతి చెందింది

# తడిసిన ధాన్యం కొనేలా చేస్తాం

-రైతులకు అండగా ఉంటామన్న కొప్పుల



**తరంగాలు-పెద్దపల్లి,**
అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు అండగా ఉంటామని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తడిసిన ధాన్యం కొనేవరకు వెన్నంటే ఉంటామని, రైతులు అధైర్యపడవద్దని, అండగా ఉంటామని, మీ వెంట బీఆర్ఎస్ ఉందని అన్నారు. కేసీఆర్‌తో పాటు మేమంతా ఉన్నం. తడిసిన ధాన్యాన్నిఎలాంటి షరతులు లేకుండా కొనేదాకా ప్రభుత్వంతో కొట్లాడుతాం. గత యాసంగిలో నీరందక ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చేదాకా ఊరుకోం' అని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.నియోజకవర్గంలోని సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్తూ మార్గమధ్యంలో పెద్దబొంకూర్ వద్ద కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కొప్పుల దగ్గరికి వచ్చి 'మా బతుకులు గిట్లయినయేంది సారూ' అంటూ ఆవేదన వ్యక్తం చేయగా, 'మేమున్నాం..' బాధపడొద్దంటూ' ఓదార్చారు. అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయడం వల్లే కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందన్నారు. రైతులంటేనే సర్కారు చిన్నచూపు చూస్తున్నదని, అందుకే ఇన్ని కష్టాలు వస్తున్నాయన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసే దాకా సర్కారుతో కొట్లాడుతామని, అధైర్యపడవద్దని రైతులకు భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు మర్కు లక్ష్మన్, కారుపాకల సంపత్‌కుమార్, నర్ల అంజయ్య యాదవ్, తీగల ధర్మపురి, సింగిల్ విండో డైరెక్టర్ మెట్టు సమ్మయ్యగౌడ్, ఫ్లలె సుందర్, రైతులు ఉన్నారు.

# మోడీ వేములవాడ, హన్మకొండ సభల్లో ప్రచారం

-తెలంగాణలో సుడిగాలి పర్యటన
-ఎన్నికల ప్రచారంలో వేగం పెంచిన మోడీ
-ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు కాంగ్రెస్ కుట్ర
-మతపరంగా ముస్లింలకు కోటా ఇచ్చేలా వ్యూహం
-రాజ్యాంగపరంగా దక్కిన రిజర్వేషన్లపై కాంగ్రెస్ కన్ను
-అయోధ్యలో రామాలయ తీర్పును సమీక్షిస్తే ఊరుకుందామా?
-ఆదానీ,అంబానీలపై నోరు మడతేసిన కాంగ్రెస్
-కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు
-డబుల్ ఆర్ టాక్స్‌కు చరమగీతం పాడుదామని పిలుపు







వేములవాడ/హన్మకొండ,
రాష్ట్రంలో మరో రెండుమూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందు కు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మాణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామాలయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది నకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది మీకు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబానీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్.. ట్యాక్స్ వసూలు చేసి, ఢిల్లీలో ఉన్న మరో ఆర్ కు కప్పం కడుతోందని ప్రధాని మోదీ అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగిన సభలో మోదీ నిప్పులు చెరిగారు. బీజేపీ వేములవాడ సభలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చెలరేగిపోయారు. తెలంగాణ గట్టు మీద తమ ప్రత్యర్థులిద్దరూ ఒక్కటేనని చాటడానికి ఉదాహరణలు, పంచ్‌లతో ప్రధాని మోదీ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ సినిమాని డబుల్ ఆర్ ట్యాక్స్ మించిపోయిందని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ట్రిపుల్ ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. డబుల్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ విలువను దాటేసిందన్నారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నారు. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములంటూ ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇందుకు రెండు ఉదాహరణలు చెప్పారు..





కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్- అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు.అందుకే అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగలని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వ్యవసాయ, ఆర్థిక సంఘాలని అణచివేసిందని.. మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఐదవ పెద్ద అర్థిక వ్యవస్థగా భారత్ అవతరిం చిందని.. 360 అర్టికల్ రద్దు, రక్షణ అయుధాలు దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగామని వివరించారు. మే 13న తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాపాలను కడిగి ఖతం చేయాలని..కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ బీజేపి అభ్యర్థులను గెలిపించాలని మోదీ కోరారు. ఈ మేరకు అబ్యర్థులను వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. వీరిని గెలిపిస్తే నేరుగా తనకు మద్దతు తెలిపనట్లని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి మోడీ వచ్చి వెళ్లారని, తన నమస్కారం తెలిపి ఓటు అడగాలన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వరస్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటు న్నాం. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణెళినికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ది కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్య్రం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా. అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోందని మోదీ అన్నారు. ఇక్కడి నుంచి నేరుగా హన్మకొండ సమీపంలోని మడికొండలో నిర్వహించాన సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లొద్దన్నారు. కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడాలన్నారు. వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతోందని చెప్పారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే సీట్లు చూడాలంటే భూతద్దం సరిపోదని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా కూటమితో ఏడాదికో ప్రధాని మారుతారని చెప్పారు. ఏడాదికో ప్రదాని ఉంటే.. దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దేశం ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ సమస్యలు ఉంటాయన్నారు. కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని చెప్పి.. దాన్ని పంద్రాగస్టుకు తీసుకెళ్లారని.. దేవుడిపై ఒట్లు వేస్తున్నారని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. తెలగాణ కోసం బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ ఇచ్చిందా?, ప్రతి మహిళ ఖాతాలో రూ.2500 జమ చేసిందా అని ప్రశ్నించారు. అమరవీరుల కుటుంబాలకు ఇస్తామన్న 250 గజాల జాగ ఏమైందని ప్రధాని నిలదీశారు. రాష్ట్రంలో పవర్ కట్స్, నీళ్ల కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఇక్కడి నుంచి నిలబడ్డ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేశ్, డాక్టర్ సీతారామ్ నాయక్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే వేముల వాడ సభలో బండి సంజయ్, గోడం నగేశ్, గోమాస శ్రీనివాస్‌లను ప్రజలకు చూపుతూ అత్యదిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరిని తన ప్రతినిధులుగా గుర్తించాలన్నారు.






## ఏంటీ..!! కృతి శెట్టి ఆ స్టార్ హీరో సినిమాలో సైడ్ రోల్‌లో నటించిందా..!!



కృతి శెట్టి అదృష్టం కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంది. ఒక్క సినిమాతో ఓవర్ నైట్ తెచ్చుకుంది. ఆతర్వాత వరుసగా దాదాపు డజన్ల సినిమాలను లైనప్ చేసింది.. కానీ అన్ని డిజాస్టర్ గా నిలిచాయి. బూచి బాబు సన దర్శకత్వం వహించిన ఉప్పెన సినిమాతో ఈ చిన్నది హీరోయిన్ గా పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేసింది. వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన సంచలన విజయం సాధించింది. ఈ సినిమాతో వైష్ణవ్ వందకోట్ల కలెక్షన్స్ సొంతం చేసుకున్నాడు. ఈ సినిమా తర్వాత కృతి శెట్టి క్రేజ్ భారీగా పెరిగిపోయింది. ఈ అమ్మడు వరుసగా శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలు చేసింది. ఈ సినిమాలు కూడా మంచి టాక్ ను సొంతం చేసుకుంది. ఆతర్వాత ఈ చిన్నది చేసిన సినిమాలన్నీ డిజాస్టర్స్ గా నిలిచాయి. ఒక సినిమా కాకపోయినా మరో సినిమా హిట్ అవుతుందని అంతా అనుకున్నారు కానీ అని నిరాశపరిచాయి. దాంతో ఆమె కు ఇప్పుడు అవకాశాలు తగ్గాయి. నితిన్, రామ్ పోతినేని, సుధీర్ బాబు ఇలా యంగ్ హీరోల సరసన నటించినా కూడా హిట్ మాత్రం అందుకోలేకపోయింది. దాంతో ఇప్పుడు ఈ అమ్మడు అవకాశాల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఇదిలా ఉంటే కృతి శెట్టి ఓ స్టార్ హీరో సినిమాలో సైడ్ రోల్ లో నటించిందని చాలా మందికి తెలియదు. అవును హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వక ముందు కృతిశెట్టి ఓ సినిమాలో సైడ్ రోల్ లో కనిపించింది. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ నటించిన సూపర్ 30 సినిమాలో నటించింది కృతిశెట్టి. ఈ సినిమాలో హృతిక్ స్టూడెంట్ గా నటించింది కృతిశెట్టి. ఇక ఇప్పుడు ఈ చిన్నది హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. ఇక సోషల్ మీడియాలో కృతి శెట్టి ఓ రేంజ్ లో అభిమానులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో ఒకే ఒక్క సినిమా ఉంది. శర్వానంద్ నటిస్తున్న మనమే సినిమాలో చేస్తుంది. ఈ సినిమా పైనే బోలెడన్ని ఆశలు పెట్టుకుంది కృతి శెట్టి.

## ప్రభాస్ కల్కి మూవీ మరో సంచలనం

### మహేశ్ బాబు ఎంట్రీ ఇస్తున్నాడంటూ టాక్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 రోజుకో సంచలన వార్తను తెస్తోంది. ఇండియన్ మైథాలజీ అండ్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్నాడు. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెత్ తో హాలీవుడ్ రేంజ్ లో సినిమాను తెరకెక్కిస్తున్నారు. అందుకే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచేయగా.. తాజాగా మరో భారీ అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటంటే.. కల్కి సినిమా కాస్టింగ్ లిస్టులో మరో సూపర్ స్టార్ చేరాడని అంటున్నారు.. ఆ స్టార్ మరెవరో కాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు. అవును.. కల్కి సినిమాలో మహేష్ బాబు కూడా భాగం కానున్నాడట. సినిమాలో ప్రభాస్ విష్ణు అవతారం ఎంట్రీ సమయంలో వచ్చే సీన్ కి మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నాడట. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే.. ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు కానీ,, నిజమైతే మాత్రం కల్కి సినిమా స్థాయి నెక్ట్స్ లెవల్ కి వెళ్లడం ఖాయం. ఇక కల్కి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దుల్కర్ సల్మాన్, దీపికా పదుకొనె, దిశా పటాని వంటి స్టార్స్ నటిస్తున్నారు. వైజయంతి మూవీ బ్యానర్ నిర్మిస్తున్న ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి స్టార్ కాస్టింగ్ తో, భారీ అంచనాల మధ్య వస్తున్న కల్కి సినిమా ఇండియన్ సినిమాపై ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## జాన్వీ పెళ్లి తిరుపతిలోనే అంటూ..నెటిజన్ల పోస్టులు

### మీ ఇష్టమేనా అంటూ రిప్లై ఇస్తూ..ర్యూమర్స్‌కు చెక్



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన వివాహానికి సంబంధించి నెటిజన్ పెట్టిన పోస్ట్‌ను ఖండించారు. దీంతో మరోసారి ఆమె పేరు ట్రెండింగ్‌లోకి వచ్చింది.'జాన్వీ కపూర్ పెళ్లి తిరుపతిలో జరుగనుంది. బంగారు రంగు శారీ కట్టుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు' అని ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై ఇచ్చారు. ఇక ఈ పోస్ట్‌కు అభిమానులు కూడా సరదాగా కామెంట్స్ పెడుతున్నారు. 'మీకు కూడా తెలియకుండా మీ పెళ్లి చేసేస్తున్నారు' అని ఒకరు అనగా.. 'మీరు పెళ్లి చేసుకునే వరకు వీళ్లు ప్రశాంతంగా ఉండేలా లేరు' అంటూ కామెంట్ చేశారు. కొంతకాలంగా జాన్వీ ప్రేమ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు బలం చేకూరింది. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకువచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వీళ్లిద్దరిపై బాలీవుడ్ మీడియాలో పెళ్లి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామాఇది. అక్టోబర్ 10న మొదటి భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు రామ్ చరణ్–బుచ్చిబాబుల కాంబోలో రానున్న సినిమాలోనూ జాన్వీ నటిస్తున్నారు. త్వరలోనే దీని షూటింగ్ మొదలుకానుంది.



## షూటింగ్?లో పళ్లు.. కాలు విరగొట్టుకున్న హీరోయిన్..

ప్రీతి జింటా.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు. తెలుగులో రెండు సినిమాల్లోనే నటించినా అప్పట్లో భారీ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన రాజకుమారుడు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ సొట్టబుగ్గల సుందరి.. ఆ తర్వాత వెంకీ జోడిగా ప్రేమంటే ఇదేరా సినిమాలో కనిపించింది. ఈ రెండు చిత్రాల తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది ప్రీతి. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ అక్కడే సెటిల్ అయ్యింది. కెరీర్ మంచి ఫాంలో ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం ఆమె ఐపీఎల్ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ సహ యాజమానిగా వ్యవహరిస్తుంది. మరోవైపు సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. తెలుగులో మంచి కథ వస్తే చేసేందుకు రెడీగా ఉన్నానంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే.. హిందీలో అనేక సినిమాల్లో నటించిన ప్రీతిజింటా.. ఓ మూవీ షూటింగ్ సమయంలో ప్రమాదానికి గురై కాలు విరగొట్టుకుందట. ఈ విషయాన్ని ఇటీవల సోషల్ మీడియాలో పంచుకుంది. 1999లో విడుదలైన సంఘర్ష్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇందులో అక్షయ్ కుమార్, అమన్ వర్మ, ప్రీతిజింటా, అశుతోష్ రానా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీలో ఓ యాక్షన్ సీన్ షూట్ చేస్తుండగా.. ప్రీతిజింటా ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. అలాగే పళ్లు కూడా విరిగిపోయాయి. అలాగే పెదవులు తెగి రక్తం కూడా వచ్చిందట. కష్టమైనా సరే ఆ యాక్షన్ సీన్ కంప్లీట్ చేశాకే స్థానిక ఆసుపత్రికి వెళ్లినట్లు ప్రీతిజింటా చెప్పుకొచ్చింది. ఈ మూవీ విడుదలైన తర్వాత బ్లాక్ బస్టర్ హిట్ టాక్ అందుకుంది. దీంతో తన కష్టమంతా మర్చిపోయానని తెలిపింది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com